www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -280 బుధవారం 25 డిసెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-



## పోలీసు విచారణకు హాజరైన అల్లుఅర్జున్

హైదరాబాద్,డిసెంబర్ 24 ప్రజావినికిడి:
సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో ప్రముఖ హీరో అల్లు అర్జున్ మంగళవారం చిక్కడపల్లి పోలీసుల ముందు విచారణకు హాజరయ్యారు. ఉదయం 11 గంటలకు పీఎస్‌కు చేరుకున్న బన్నిని తొక్కిసలాట ఘటన.. అనంతరం జరిగిన పరిణామాలపై పోలీసులు విచారిస్తున్నారు. గంటన్నర్నకుపైగా విచారణ కొనసాగుతోంది. అడ్వొకేట్ అశోక్ రెడ్డి, ఏసీపీ రమేశ్, ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ సమక్షంలో సెంట్రల్ జోన్ డీసీపీ అల్లు అర్జున్‌ను విచారించారు. విచారణ సందర్భంగా పుష్పరాజ్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. తొక్కిసలాటలో రేవతి చనిపోయిన విషయం థియేటర్‌లో ఉన్నప్పుడు మీకు తెలియదా..? మీడియా ముందు ఎవరూ చెప్పలేదని ఎందుకు చెప్పారు..? రోడ్ షోకు అనుమతి తీసుకున్నారా..? లేదా..? అనుమతి లేకుండా రోడ్ షో ఎలా నిర్వహించారు..? **మిగతా 2లో...**

### స్వరాష్ట్ర సాధనలో తెర వెనుక ఎందరో

# మహానుభావులు

**నట్స్,బోల్ట్ ఆఫ్ వార్ అండ్ పీస్‌పుస్తకావిష్కరణలో సీఎం రేవంత్‌రెడ్డి**

**అదానీ పెట్టుబడులపై సీఎంకీలక వ్యాఖ్యలు**
**పెట్టుబడులను ఒక్క సంతకంతో రద్దు చేయలేమన్న సీఎం**
**చైనా 2 వేల కిలోమీటర్ల భారత్ భూభాగాన్ని ఆక్రమించిందన్న సీఎం**
**మణిపూర్‌లో అంతర్యుద్ధం కొనసాగుతోందన్న రేవంత్ రెడ్డి**




హైదరాబాద్,డిసెంబర్ 24 ప్రజావినికిడి:
తెలంగాణలో అదానీ పెట్టుబడుల ఒప్పందాల రద్దుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి రాసిన 'నట్స్ అండ్ బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అదానీ పెట్టుబడుల ఒప్పందాలను వెంటనే రద్దు చేయలేమన్నారు. **మిగతాది 2లో...**

### కెసిఆర్, హరీష్ రావులకు

## హైకోర్టులో ఊరట

**మేడిగడ్డపై భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులు కొట్టివేత**
**విచారణ జనవరి 7కు వాయిదా**



హైదరాబాద్,డిసెంబర్ 24 ప్రజావినికిడి:
బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులకు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టులో ఊరట లభించింది. ఈ మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను సస్పెండ్ చేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా భూపాలపల్లి కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు సరైనవి కావని హైకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. **మిగతాది 2లో...**

## ఎన్నికల పక్రియ నిబంధనల్లో మార్పులు

### సుప్రీంలో సవాల్ చేసిన కాంగ్రెస్

న్యూఢిల్లీ డిసెంబర్ 24 జర్నలిస్ట్ జర్నీ న్యూస్:
ఎన్నికల పక్రియకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేయడాన్ని కాంగ్రెస్ తప్పుపట్టింది. దీన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ప్రస్తుత చర్యల కారణంగా ఎన్నికల పక్రియ సమగ్రతకు భంగం కలుగుతుందని పిటిషన్‌లో పేర్కొంది. ఎన్నికల సంఘం ఇటీవల చేసిన సవరణలను సవాల్ చేస్తూ రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఎన్నికలకు సంబంధించిన రికార్డులను ఎవరైనా తనిఖీ చేసేందుకు అనుమతించే నిబంధనల్లో కేంద్ర ఎన్నికల సంఘం మార్పులు చేసింది. **మిగతాది 2లో...**




## చెరువుల పూర్వ పరిస్థితిపై పరిశీలన

**శాటిలైట్ చిత్రాల్లో వివరాల సేకరణ**
**త్వరలో అందుబాటులోకి ఎఫ్‌టిఎల్ వివరాలు**
**హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి**

హైదరాబాద్,డిసెంబర్ 24 ప్రజావినికిడి:
హైడ్రా ఏర్పాటు తర్వాత ప్రజల్లో చైతన్యం పెరిగిందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. శాటిలైట్ ఛాయాచిత్రాలను కూడా సేకరిస్తున్నారు. గతంలో తీసిన చిత్రాల్లో ఉన్న చెరువుల ఆనవాల్లను పరిశీలించారు.
**మిగతాది 2లో...**



## 8న వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుపై తొలిసారి సమావేశం




న్యూఢిల్లీ, డిసెంబర్ 24 ప్రజావినికిడి:'వన్ నేషన్, వన్ ఎలక్షన్' బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ వచ్చే నెల 8న తొలిసారి సమావేశం కానుంది. కమిటీ ఛైరపర్సన్‌తోపాటు సభ్యులు అంతా ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఈ సమావేవం అజెండాకు సంబంధించిన వివరాలను కేంద్ర న్యాయ శాఖ కమిటీ సభ్యులకు తెలియజేయనుంది. జనవరి 8న ఉదయం 11 గంటలకు సమావేశం మొదలుకానుంది. ఈ విషయాన్ని కమిటీ జాయింట్ సెక్రెటరీ గుండా శ్రీనివాసులు ఒక ప్రకటన ద్వారా మీడియాకు వెల్లడించారు. 129వ రాజ్యాంగ సవరణ బిల్లుపై, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ వచ్చే జనవరి 9న తొలిసారి సమావేశం కానుందని, సభ్యులందరూ సమావేశానికి హాజరు కావాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సర్పంచ్ బిల్లులకు మోక్షం


**సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీల బిల్లులను విడుదల చేయాలనుకుంటున్నామని వెల్లడి**
**పెండింగ్ నిధులపై బీఆర్ఎస్ నేతలు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదని వ్యాఖ్య**
**రూ.10 లక్షల లోపు ఉన్న వాటిని తొలుత విడుదల చేయాలనుకుంటున్నట్లు వెల్లడి**



హైదరాబాద్,డిసెంబర్ 24 ప్రజావినికిడి:
రాష్ట్రంలో రూ.10 లక్షలలోపు పెండింగ్‌లో ఉ న్న ప్ర జా ప్రతినిధుల పెండింగ్ బిల్లు లు విడుదలకు ఆలోచన చేస్తున్నామని డిప్యూటీ సీ ఎం భట్టి విక్రమార్క మ ల్లు తెలిపారు. ఈ బిల్లుల పెండింగ్‌కు కారణమైన బీఆర్ఎస్ నేతలు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని ఆయన హితవు పలికారు.

## పూంచ్ సెక్టార్లో ఘోర ప్రమాదం

**జమ్ము కశ్మీర్ లో 150 అడుగుల లోయలో పడిన వాహనం... ఐదుగురు జవాన్ల మృతి**



2లో.

## కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

**ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి**
**మొబైల్ యాప్‌లో లబ్దిదారుల పేర్ల నమోదు**
**గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**



2లో.

# కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

**ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి**
**మొబైల్ యాప్‌లో లబ్దిదారుల పేర్లు నమోదు**
**గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**



హైదరాబాద్,డిసెంబర్ 24 ప్రజావినికిడి:కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించనున్నట్టు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల సర్వేలో వేగం పెరిగిందని, ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి చేసి మొబైల్ యాప్‌లో నమోదు చేసినట్లు వెల్లడించారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వెబ్‌సైట్, టోల్ ఫ్రీ నంబరు అందుబాటులోకి తీసుకొస్తామని పొంగులేటి చెప్పారు. జిల్లాకు ఒక ప్రాజెక్టు డైరెక్టర్‌ను నియమించినట్టు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయినప్పటికీ నాలుగేళ్లలో 20లక్షల ఇళు నిర్మించి తీరుతామని మంత్రి పునరుద్ఘాటించారు.హిమాయత్‌నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి సమీక్ష నిర్వహించారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ డిపార్ట్ మెంట్‌ను పూర్తిగా పక్కకు పెట్టిందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తప్పులు దొర్లకుండా నిజమైన ఇందిరమ్మ లబ్ది దారులను ఎంపిక చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. జిల్లాకో స్పెషల్ ఆఫీసర్‌ను నియమించామని గుర్తుచేశారు. మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక సర్వేపై అధికారులతో చర్చించి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో 33 జిల్లాల నుంచి ప్రాజెక్ట్ డైరెక్టర్లు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 19,000 మంది సిబ్బందితో యాప్ ద్వారా లబ్దిదారుల ఎంపిక పక్రియ చేపట్టినట్లు తెలిపారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని గుర్తుచేశారు. దరఖాస్తుల ఆధారంగా ఇంటింటికీ వెళ్లి సర్వే పూర్తి చేసినట్లు వివరించారు. నిన్నటి వరకు 30 లక్షల పైచిలుకు అప్లికేషన్ల సర్వే పూర్తి అయినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలన జనవరి మొదటి వారానికి పూర్తవుతుందన్నారు. లబ్దిదారుల ఎంపిక పూర్తిచేసి సంక్రాంతి నాటికి ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన హౌసింగ్ కార్పొరేషన్‌ను తిరిగి బలోపేతం చేస్తున్నామని.. వివిధ విభాగాల్లో ఉన్న కార్పొరేషన్ ఉద్యోగులను 95శాతం వెనక్కి తీసుకొచ్చినట్లు మంత్రి వెల్లడించారు. నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లు నిర్మించడానికి అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై త్వరలో విధివిధానాలు ప్రకటించనున్నట్లు పొంగులేటి తెలిపారు.

# అసలురైతులకే రైతుభరోసా వర్తింపు

**పంటలు వేసిన వారి ఆధారంగా చెల్లింపులు**
**మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు**



ములుగు,డిసెంబర్ 24 ప్రజావినికిడి:
అసలుసిసలు రైతులకే పథకం అంటూ..రైతు భరోసా స్కీమ్‌పై మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా కాకుండా పంట వేసే రైతులకే రైతు భరోసా పథకం వర్తింపజేస్తామని తెలిపారు. 2024, డిసెంబర్ 24న ఏటూరు నాగారం, కన్నాయిగూడెం మండలాల్లో పర్యటించిన సీతక్క.. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కళ్యాణ లక్ష్మ, షాది ముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పాలకుల తప్పిదాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతును రాజును చేయడమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.21వేల కోట్లు పంట రుణమాఫీ చేశామని గర్వంగా చెప్పారు. పెండింగ్ రుణమాఫీ జాబితాను పరిశీలిస్తున్నారు. పంట పెట్టుబడి సాయం కింది ఏడాదికి ఎకరాకు రూ.15 వేల ఆర్థిక సహాయం చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతు బంధు స్కీమ్ స్థానంలో రైతు భరోసా అమలు చేయనున్నారు. రైతు బంధు నిధులు దుబారా అయ్యాయని గుర్తించిన రేవంత్ సర్కార్.. రైతు భరోసా స్కీమ్ విధివిధానాల రూపకల్పన కోసం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. కేబినెట్ నివేదిక సమర్పించిన అనంతరం.. సంక్రాంతి నుండి ఈ స్కీమ్ అమలు చేస్తామని ప్రభుత్వం తెలిపింది. బీఆర్ఎస్ మాదిరిగా ప్రతి వ్యవసాయ భూమికి స్కీమ్ వర్తింపజేయకుండా సీలింగ్ పెట్టి కేవలం పంట వేసే రైతులకు రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే మంత్రి సీతక్క పై విధంగా కామెంట్స్ చేశారు.

## హైకోర్టులో కెసిఆర్, హరీష్ రావులకు ఊరట

(మొదటి పేజి తరువాయి)

అదేవిధంగా ఫిర్యాదుదారుడు నాగవెల్లి లింగమూర్తికి నోటీసులు జారీ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కూలిన ఘటనపై భూపాలపల్లి జిల్లా కోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్‌పై విచారణ జరుగుతుండగా.. తాజాగా ఆ నోటీసులను సస్పెండ్ చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసు తదుపరి విచారణను ధర్మాసనం జనవరి 7వ తేదీకి వాయిదా వేసింది. కాగా, మేడిగడ్డ బ్యారేజీ కూలిపోవడానికి ప్రధాన కారణం కేసీఆర్, హరీశ్ రావు, తదితరులని పేర్కొంటూ నాగవెల్లి రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి మెజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేట్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ అంశం తమ పరిధిలోకి రాదని మేజిస్ట్రేట్ కోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాజలింగమూర్తి జిల్లా కోర్టును ఆశ్రయించి రివిజన్ పిటిషన్ దాఖలు చేయడంతో ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన భూపాలపల్లి జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్ రావు, తదితరులకు నోటీసులు జారీ చేసింది. కాగా.. రివిజన్ పిటిషన్‌ను స్వీకరించే అధికారం భూపాలపల్లి జిల్లా కోర్టుకు లేదని వారు హైకోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. పిటిషన్‌ను విచారించిన భూపాల్లి కోర్టు.. కేసీఆర్‌తో పాటు అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి హరీష్‌రావు, అలాగే బీఆర్ఎస్ హయాంలో పనిచేసిన నీటిపారుదల శాఖ అధికారులకు జూలై 10న నోటీసులు జారీ చేసింది. సెప్టెంబర్ 5న కోర్టుకు హాజరుకావాలంటూ కేసీఆర్, హరీష్ రావులను భూపాలపల్లి కోర్టు ఆదేశించింది.అయితే భూపాలపల్లి కోర్టు ఇచ్చిన ఆదేశాలపై కేసీఆర్, హరీష్‌రావులు హైకోర్టును ఆశ్రయించారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలంటూ హైకోర్టు ధర్మాసనాన్ని కోరారు. ఈ మేరకు హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. కేసీఆర్, హరీష్‌రావు వేసిన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టు విచారణ జరిపింది. భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన నోటీసులను సస్పెండ్ చేయడంతో పాటు ఫిర్యాదుదారుడికి నోటీసులు జారీ చేశారు. అనంతరం తదుపరి విచారణను వాయిదా వేసింది.ం

## చెరువుల పూర్వ పరిస్థితిపై పరిశీలన

(మొదటి పేజి తరువాయి)

నేరుగా ఆయన అధికారులతో చర్చించారు. ఇదే క్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తోనిర్వహించిన ఫోన్-ఇన్ కార్యక్రమంలో ఆయన ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధికి సంబంధించిన వివరాలను త్వరలోనే అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. గూగుల్ మ్యాప్స్ ద్వారా బఫర్‌జోన్ల వివరాలు తెలుసుకునే విధంగా అవకాశం కల్పిస్తామన్నారు. 'హైడ్రా ఏర్పాటుకు ముందు ఇచ్చిన అనుమతులు చెల్లుతాయి. ఏర్పాటు తర్వాత జరుగుతున్న అక్రమ నిర్మాణాలను మాత్రమే కూల్చుతాం. కాలనీ సంఘాలు చేస్తున్న ఫిర్యాదులకు తొలి ప్రాధాన్యత ఇస్తాం. ఎఫ్‌టీఎల్‌లో ప్రజలు నివాసం ఉంటున్న భవనాలు కూల్చం. ప్రజలు నివాసం ఉంటున్న ఎలాంటి భవనాలు కూల్చబోం. అక్రమ నిర్మాణాలపైనే హైడ్రా చర్యలుంటాయన్నారు. అనధికార నిర్మాణాలు ఎప్పటికైనా ప్రమాదమే. సూరత్‌లో 45 ఏళ్ల తర్వాత కూడా అక్రమ నిర్మాణాలు కూల్చారు. అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై సుప్రీంకోర్టు తీర్పులు కూడా ఉన్నాయి. ఇప్పటి వరకు 27 చోట్ల కూల్చివేతలు చేపట్టాం. ఇప్పుడు స్థలాలు కొనేవారు అన్నీ చెక్ చేసుకుంటున్నారు. కూలగొట్టడం ఒక్కటే హైడ్రా పనికాదు. 12 చెరువుల పునరుద్ధరణ చేపడుతున్నాం. పార్కుల కబ్జాలపై వేలాది ఫిర్యాదులు వస్తున్నాయి. ఇప్పటికే ఎన్నో పార్కులు కాపాడాం. ఓఆర్ఆర్ లోపలే హైడ్రా పరిధి ఉంది. జీఎస్ఐ, ఎన్ఆర్ఎస్‌సీ సహకారం కూడా తీసుకుంటున్నాం. చెరువులకు సంబంధించిన వివరాలు త్వరలో అందుబాటులోకి తెస్తాం అని రంగనాథ్ వెల్లడించారు.

## పోలీసు విచారణకు హాజరైన అల్లుఅర్జున్

(మొదటి పేజి తరువాయి)

రోడ్ షోకు పోలీసులు అనుమతి ఇచ్చారని మీకు ఎవరు చెప్పారు..? వంటి ప్రశ్నలు అడిగారు. విచారణలో అల్లు అర్జున్ వాంగ్మూలాన్ని పోలీసులు రికార్డు చేశారు. మొత్తం విచారణను వీడియో రికార్డింగ్ చేశారు. అయితే, పోలీసుల ప్రశ్నలకు బన్ని చెప్పే సమాధానాలు కీలకంగా మారనున్నాయి. మరోవైపు విచారణ అనంతరం అల్లు అర్జున్‌ను సంధ్య థియేటర్‌కు తీసుకెళ్లే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలిసింది. అక్కడ సీన్‌రీకన్‌స్ట్రక్షన్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు థియేటర్ వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మర్రి జనార్దన్ రెడ్డికి కేటీఆర్, హరీశ్‌రావు పరామర్శ



నాగర్‌కర్నూల్ డిసెంబర్ 24 ప్రజావినికిడి:
నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం నేరళ్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జనార్ధన్ రెడ్డిని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు పరామర్శించారు. మర్రి జనార్ధన్ రెడ్డి తండ్రి జంగిరెడ్డి ఇటీవల మరణించిన సంగతి తెలిసిందే.ఈ క్రమంలో ఇవాళ నేరళ్లపల్లిలో జనార్ధన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మర్రి జనార్ధన్ రెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ నేతలు సానుభూతి ప్రకటించారు.

## అత్యాచార బాధితులకు ఏ హాస్పిటలైనా ఉచితంగా చికిత్స అందించాల్సిందే : ఢిల్లీ హైకోర్టు

**ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, నర్సింగ్‌హోమ్‌లకు స్పష్టం చేసిన ఢిల్లీ హైకోర్ట్**
**మెడికల్ పరీక్షలు కూడా ఉచితంగా చేయాలంటూ న్యాయస్థానం ఆదేశాలు**
**ఉచిత చికిత్స నిరాకరించడం నేరమని హెచ్చరిక**




హైదరాబాద్,డిసెంబర్ 24 ప్రజావినికిడి:
అత్యాచారం, యాసిడ్ దాడి, లైంగిక వేధింపుల బాధితులకు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, నర్సింగ్‌హోమ్‌లు ఉచిత వైద్య చికిత్సను నిరాకరించడానికి వీల్లేదని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. ఉచిత వైద్యంలో భాగంగా మెడికల్ పరీక్షలు కూడా డబ్బులు తీసుకోకుండా చేయాలని ఆదేశాలు జారీ చేసింది.లైంగిక దాడుల బాధితులకు చికిత్స నిరాకరించడం చట్ట రీత్యా నేరమని, సంబంధిత హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, మేనేజ్‌మెంట్ జరిమానా ఎదుర్కోవాల్సి ఉంటుందని కోర్టు హెచ్చరించింది. 16 ఏళ్ల బాలికపై ఆమె తండ్రి అత్యాచారం చేసిన కేసులో ఢిల్లీ హైకోర్ట్ జడ్జిలు ప్రతిభా ఎం సింగ్, అమిత్ శర్మలతో కూడిన ధర్మాసనం సోమవారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.లైంగిక దాడుల నుంచి బయటపడిన బాధితులు ఉచిత వైద్య చికిత్స విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని న్యాయస్థానం విచారం వ్యక్తం చేసింది. ఉచిత చికిత్సలో భాగంగా అవసరమైన అన్ని పరీక్షలు, రోగ నిర్ధారణ టెస్టులు చేయడంతో పాటు దీర్ఘకాలిక వైద్య సంరక్షణ కూడా అందించాలని స్పష్టం చేసింది. బాధితులకు అవసరమైన కౌన్సెలింగ్ కూడా ఇవ్వాలని ఢిల్లీ హైకోర్ట్ తెలిపింది.

## ఎన్నికల పక్రియ నిబంధనల్లో మార్పులు

**సుప్రీంలో సవాల్ చేసిన కాంగ్రెస్**

(మొదటి పేజి తరువాయి)

పోలింగ్‌కు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను, వెబ్ కాస్టింగ్ రికార్డులను, అభ్యర్థులకు చెందిన వీడియో రికార్డులను తనిఖీ చేయకుండా ఎన్నికల సంఘం నిషేధం విధించింది. ఎన్నికల సంఘం సిఫార్సు మేరకు ఎన్నికల నిర్వహణ నిబంధనలు-1961లోని రూల్ 93(2)(ఏ)ను కేంద్ర న్యాయశాఖ సవరించింది. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం.. ఏకపక్షంగా ఎన్నికల పక్రియ నిబంధనల్లో మార్పులు చేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసినట్లు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ జైరాం రమేష్ తెలిపారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లను ఏకపక్షంగా తొలగించడం లేదా చేర్చడం వంటి చర్యలకు పాల్పడలేదని కేంద్ర ఎన్నికల సంఘం కాంగ్రెస్‌కు తెలిపింది. ఓటర్ల జాబితా తయారీలో పాదర్శకత, నిబంధనలు పాటించినట్లు పేర్కొంది. మహారాష్ట్రలో ఓటర్ల తొలగింపులో అవతవకలు జరగలేదన్న ఈసీ.. కాంగ్రెస్ ప్రతినిధుల భాగస్వామ్యంతో పాటు తగిన పక్రియను అనుసరించామని వెల్లడించింది. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయిన తర్వాత.. ఎన్నికల తీరుపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఎన్నికలు పారదర్శకంగా జరగలేదని ఆరోపించింది. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి కూడా ఫిర్యాదు చేసింది. అయితే కాంగ్రెస్ బృందాన్ని పంపిస్తే.. అనుమానాలు నివృత్తి చేస్తామని ఈసీ తెలిపింది.

## స్వరాష్ట్ర సాధనలో తెర వెనుక ఎందరో మహానుభావులు

(మొదటి పేజి తరువాయి)

గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను ఒక్క సంతకంతో రద్దు చేసే పరిస్థితి ఉండదన్నారు. మోదీ ప్రధాని అయ్యాక ప్రైవేటు పెట్టుబడులు పెరిగాయని ఆరోపించారు.
చైనా రెండు వేల కిలోమీటర్ల మేర భారత భూభాగాన్ని ఆక్రమించిందని, దీనిపై మాట్లాడేందుకు ఎవరికీ ధైర్యం చాలడం లేదన్నారు. మోదీ అధికారంలోకి వచ్చాక భారత్ చాలా భూభాగాన్ని కోల్పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో అంతర్యుద్ధం కొనసాగుతోందన్నారు. మణిపూర్ అంశంలో భారత్ బలగాలు ఎందుకు జోక్యం చేసుకోవడం లేదని ప్రశ్నించారు. భారత్ కోల్పోయిన భూమి, మణిపూర్ అంశాలపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని డిమాండ్ చేశారు.
ముల్కీ రూల్స్ పోరాటం నుంచి నేటి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు ప్రత్యేక పరిమాణ ఘట్టాలపై కూడా పుస్తకం తీసుకు రావాలని కోరారు. శాంతిని కాంక్షిస్తూ 35 ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో యాదవరెడ్డి 'నట్స్ అండ్ బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్' పుస్తకాన్ని రాశారన్నారు.

## సర్పంచ్ బిల్లులకు మోక్షం

(మొదటి పేజి తరువాయి)

ఈ మేరకు ఆయన మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. స ర్పంచ్‌లు, జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు వంటి ప్రజా ప్రతినిధులు 2023 డిసెంబర్ 7 నాటికి చేసిన పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు సుమారు రూ.1,300 కోట్ల వరకు ఉన్నాయని తెలిపారు. వీటిలో రూ.10 లక్షలు లోపు బకాయిల విలువ సుమారు రూ. 400 కోట్ల వరకు ఉన్నట్టు గుర్తించామని తెలిపారు.సర్పంచ్‌లు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు తానూ గమనించి రూ.10 లక్షల లోపు ఉన్న బకాయిలను త్వరలో విడుదల చేయాలని ఆలోచన చేస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వ పెద్దలు స్థానిక సంస్థల్లో ప్రజా ప్రతినిధులతో పనులు చేయించి బిల్లులు పెండింగ్‌లో పెట్టారని, వారిని వీధుల పాలు చేశారని తెలిపారు. ప్రజా ప్రతినిధుల ఇబ్బందులకు కారణమైన టిఆర్ఎస్ నేతలు పెండింగ్ బిల్లుల కోసం రోడ్లపైకి వస్తాం, ధర్నాలు చేస్తామని ప్రకటనలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధుల పెండింగ్ బిల్లుల గురించి బిఆర్ఎస్ నేతలు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది అన్నారు.

## పూంఛ్ సెక్టార్లో ఘోర ప్రమాదం

(మొదటి పేజి తరువాయి)

కశ్మీర్ /డిసెంబర్ 24 జర్నలిస్ట్ జర్నీ న్యూస్: జమ్ము కశ్మీర్ లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పూంఛ్ లో ఓ సైనిక వాహనం 150 అడుగుల లోయలో పడిపోయింది. ఈ ఘటనలో ఐదుగురు జవాన్లు మృత్యువాత పడ్డారు. మరో 8 మంది సైనికులు గాయపడ్డారు. మృతి చెందిన జవాన్లు నెంబర్ 11 మరాఠా లైట్ ఇన్ ఫాంట్రీ రెజిమెంట్ కు చెందినవారు. వీరంతా క్విక్ రియాక్షన్ టీమ్ లో సభ్యులు. సైనిక వాహనం నియంత్రణ రేఖ వెంబడి ప్రయాణిస్తుండగా, పూంఛ్ సెక్టార్లో ఈ ప్రమాదం జరిగింది. సైనికులు నీలమ్ ప్రాంతంలో ఉన్న స్థావరం నుంచి బల్నోయి ఘోరా పోస్ట్ వద్దకు వెళుతుండగా, వారు ప్రయాణిస్తున్న వాహనం ఒక్కసారిగా అదుపుతప్పి లోయలో పడిపోయిందని స్థానిక పోలీసులు తెలిపారు. ఘటన జరిగిన వెంటనే సైన్యం, పోలీసులు సహాయచర్యలు ప్రారంభించారు.

# జలమండలి ప్రధాన త్రాగు నీటి సమస్యలపైన వినతి పత్రాన్ని అందజేసిన కార్పొరేటర్ పవన్ కుమార్..

ప్రజావినికిడి,(క్రొత్తపేట):
మంగళవారం రోజు ఖైరతాబాద్ లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో జలమండలి ఎండి అశోక్ రెడ్డి ఐఎఎస్ కలిసి డ్రైనేజీ,త్రాగు నీటి సమస్యలపైన వినతి పత్రాన్ని అందజేసిన కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్

కొత్తపేట డివిజన్ పరిధిలోని వున్నటువంటి డ్రైనేజీ సమస్యలను వారు వివరించడం జరిగింది. భరత్ నగర్ ఫేస్ 2,శ్రీ శంకర్ కాలనీ అలాగే శివ గంగా కాలనీ నుంచి అభినందన్ గ్రాండ్ వరకు డ్రైనేజ్ లైన్ మంజూరు చేయాలని కోరారు.



మరియు గత 25 సంవత్సరాల ముందు వేసినటువంటి డ్రైనేజ్ లైన్లు అంతా పాడైపోయి నిరంతరం రోడ్లమీదకి డ్రైనేజీ నీళ్లు పారుతున్నాయని డివిజన్ ప్రజలు ఎంతగానో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.వెంటనే వాటిని గుర్తించి నూతన డ్రైనేజ్ లైన్ లను ఏర్పాటు చేయించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

రాజీవ్ గాంధీ నగర్ ఫేస్1లో సరైనటువంటి త్రాగునీటి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అల్కాపురి సిగ్నల్ నుంచి రాజీవ్ గాంధీ నగర్ ఫేస్ 1 హనుమాన్ టెంపుల్ మెయిన్ రోడ్ వరకు 300 మీటర్లు త్రాగు నీటి డయ పైపులైను మంజూరు చేయాలని ఎం.డిని కోరడం జరిగింది.కాలనీలలో జలమండలి అధికారులు వేసినటువంటి డ్రైనేజ్ లైన్ పనులు పూర్తిచేసి నెలలు గడుస్తున్నా ఇంకా రోడ్లు మరమ్మత్తులు చేయడం లేదని, రోడ్లన్నీ గుంతలుగా ఏర్పడి ప్రజలు నడవలేని స్థితిలో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.డ్రైనేజ్ లైన్ పనులు పూర్తయిన చోట వెంటనే రోడ్లు మరమ్మత్తులు చేయించేలాచూడాలని జలమండలి ఎండి అశోక్ రెడ్డి ని కోరడం జరిగింది.

# మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిని పరామర్శించడానికి బయలుదేరిన బీఆర్ఎస్ నేతలు..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
నాగర్‌కర్నూలు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిని పరామర్శించడానికి నేరళ్ళపల్లికి బయలుదేరిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు,మాజీ మంత్రులు, మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి,మహబూబ్ నగర్ ఎమ్మెల్సి నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి, జైపాల్ యాదవ్,ఆల వెంకటేశ్వర్ రెడ్డి, గువ్వల బాల్ రాజ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్,బాల్క సుమన్, ఎర్రోళ్ల శ్రీనివాస్ అలాగే బీఆర్ఎస్ పార్టీ నేతలు..మర్రి జనార్దన్ రెడ్డి తండ్రి ఇటీవల మరణించిన నేపథ్యంలో నాగర్‌కర్నూలు జిల్లా తిమ్మాజిపేట మండలం నేరళ్ళపల్లి గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు.నాగర్‌కర్నూలు వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు,ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మార్గమధ్యంలో జడ్చర్ల పట్టణంలో పార్టీ నేతలు,కార్యకర్తలతో బ్లూ ఫాక్స్ హెూటల్ లో చాయ్ తాగుతూ ముచ్చటించారు.

# డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయంలోని పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### :ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్)
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధి పెట్ బషీరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ హౌసింగ్ బోర్డ్, విద్యుత్ శాఖ, జిహెచ్ఎంసితో పాటు పలు విభాగాల అధికారులు నియోజకవర్గంలోని దుండిగల్, డి. పోచంపల్లి, %శ్రీ%బహదూర్ పల్లి,బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల లబ్ధిదారులతో మౌళిక వసతుల కల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చి వారు ఆత్మగౌరవంతో బ్రతకాలనే ఆలోచనతో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ విశాలవంతమైన గదులతో కూడిన ఇండ్లను నిర్మించి ఇచ్చారన్నారు. డబుల్ బెడ్



రూం ఇళ్ల లబ్ధిదారులకు త్రాగునీటి వసతి, విద్యుత్ సదుపాయం, రోడ్లతోపాటు ఇతర మౌలిక వసతుల పనులను వెంటనే పూర్తి చేసి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారు సంతోషంగా వారికి కేటాయించిన ఇళ్లలో నివాసం ఉండేటట్లు చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు ఇప్పటికే బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని,రానున్న రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల నుంచి నగరంలోని అన్ని ప్రాంతాలకు చేరుకునేలా రవాణా సౌకర్యాన్ని కల్పించడంతోపాటు మౌలిక వసతులను పూర్తిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల విజయ శ్రీనివాస్, గోపాల్ రెడ్డి,పాక్స్ డైరెక్టర్ ఎల్లకంటి శ్రీను, నల్తూరి కృష్ణ, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవీందర్ యాదవ్,హౌసింగ్ బోర్డ్ ఇంజనీరింగ్ ఈఈ పీవీ. రవీందర్,డిఈలు మారుతి,నరసయ్య, విద్యుత్ శాఖ డిఈఈ సత్తెమ్మ, ఏఈ సిహెచ్. రమేష్, జిహెచ్ఎంసి ఈఈ లక్ష్మీ గణేష్, డిఈ పాపమ్మ, దుండిగల్ ఏఈ సురేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గృహకల్ప కార్యాలయంలో విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు..




ప్రజావినికిడి, (నాంపల్లి):
టీఎన్జీవిఎస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్) ఆదేశాల మేరకు హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను గృహకల్ప కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర సంఘం మాజీ సభ్యులు బి.రెచల్ సువార్త సందేశంతో కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం కేక్ కటింగ్ తరువాత డాన్ బాస్కో నావజీవన్ అనాధ శరణాలయ 50 మంది చిన్నారులకి డాక్టర్ ముజీబ్ దంపతుల చేతుల మీదుగా నూతన వస్త్రాలు, సరుకులను పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్), ఉపాధ్యక్షులు కస్తూరి వెంకట్,మహిళా సభ్యులు ఉమ,గీత, శైలజ,సంగారెడ్డి అధ్యక్షులు ముహమ్మద్ జావీద్ అలీ,సీమ ముజీబ్, జిల్లా సభ్యులు ఉమర్ ఖాన్,కుర్రాడి శ్రీనివాస్, వైదిక్ శాస్త్ర,శ్రీధర్ నాయుడు,గీత సింగ్, సుజాత,ముఖీమ్ ఖురేషి, మాజీ సభ్యులు ప్రభాకర్, దేవేందర్,జానకి,లైబ్రరీ రాణి,తుమకుంట రాజు,ముహమ్మద్ వహీద్,ముస్తఫా షరీఫ్,వివిధ యూనిట్స్ మహిళలు,ప్రైమరీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సెకనుకు రెండు బిర్యానీలు... 97 లక్షలకు పైగా ఆర్డర్ చేసిన హైదరాబాదీలు

న్యూఢిల్లీ,డిసెంబర్ 24 ప్రజావినికిడి:
అది పార్టీ అయినా.. సందర్భం ఏదైనా అందరికీ మొదట గుర్తుకు వచ్చేది బిర్యానియే. ఈ వంటకం భారతీయులకు ఇష్టమైన ఎంపికగా నిలిచింది. ఈ క్రమంలో ఆన్‌లైఫుడ్ ఫుడ్ డెలివరీ రంగంలోనే బిర్యానీనే టాప్ ప్లేస్‌లో నిలుస్తూ వస్తున్నది. తాజాగా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది స్విగ్గి. వరుసగా తొమ్మిదో సంవత్సరం ఆన్‌లైన్ ఆర్డర్లలో బిర్యానీ అగ్రస్థానంలో నిలిచి.. భారతీయులకు ప్రియమైన వంటకంగా నిలిచింది. ఈ ఏడాది జనవరి 1 నుంచి నవంబర్ 22 వరకు 8.3 కోట్ల బిర్యానీలు ఆర్డర్ చేయగా.. ప్రతి నిమిషానికి 158 బిర్యానీలు, సెకనుకు రెండు బిర్యానీలు ఆర్డర్ చేశారు. దీని తర్వాత, దోస 2.3 కోట్ల ఆర్డర్‌లతో రెండవ స్థానంలో నిలిచింది. స్విగ్గి 'ఫుడ్ ట్రెండ్ రిపోర్ట్' ప్రకారం.. బిర్యానీ వరుసగా తొమ్మిదవ సంవత్సరం అత్యధికంగా ఆర్డర్లు సాధించింది. 4.9లక్షల చికెన్ బిర్యానీ ఆర్డర్లు వచ్చినట్లుగా పేర్కొంది. ఇందులో హైదరాబాదీలు అత్యధికంగా చికెన్ బిర్యానీని 97



లక్షలకుపైగా ఆర్డర్ చేశారు. ఆ తర్వాత 77 లక్షల ఆర్డర్లతో బెంగళూరు రెండో స్థానంలో, 46 లక్షల ఆర్డర్లతో చెన్నై మూడో స్థానంలో నిలిచాయి. రాత్రి సమయంలో ఎక్కువగా తిన్న ఫుడ్‌లలో చికెన్ బర్గర్ నిలిచింది. రాత్రి 12 నుంచి 2 గంటల మధ్య 18.4లక్షల చికెన్ బర్గర్ ఆర్డర్లు వచ్చాయని స్విగ్గీ రిపోర్ట్ పేర్కొంది. ఇక మసాలా దోసలో బెంగళూరు ఆదిపత్యాన్ని కొనసాగించింది. బెంగళూరు వాసులు జనవరి ఒకటి నుంచి నవంబర్ 22 మధ్య 25లక్షల దోసెలను ఆర్డర్ చేశారు. ఢిల్లీ, చండీగఢ్, కోల్‌కతాలో చోలే, ఆలూ పరాఠా, కచోరీలకు ఎక్కువ ఆర్డర్లు వచ్చాయి. ఇక బెంగళూరుకు చెందిన ఓ స్విగ్గీ యూజర్ ఏకంగా ఏడాదిలో పాస్తా కోసం రూ.49,900 వెచ్చించాడు. దాదాపు 55 ఫెటుక్సిన్ ఆల్ఫ్రెడో, 40 మాక్, చీజ్.. 30 స్పఘెట్టి కోసం ఆర్డర్ పెట్టాడు. ఈ ఏడాది లంచ్ కోసం కంటే డిన్నర్‌కి 29శాతం ఎక్కువగా 21.5 కోట్లు ఆర్డర్లు వచ్చాయి. 24.8 లక్షల ఆర్డర్‌లతో చికెన్ రోల్ అత్యంత ఇష్టపడే స్నాక్‌గా నిలిచింది. 16.3 లక్షల ఆర్డర్లతో చికెన్ మోమోస్ రెండో స్థానంలో, 13 లక్షల ఆర్డర్లతో పొటాటో ఫ్రైస్ మూడో స్థానంలో నిలిచాయి. నివేదిక ప్రకారం, డెలివరీ బాయ్స్ మొత్తం 1.96 బిలియన్ కిలోమీటర్లు ప్రయాణించారు. ఈ లెక్కన కశ్మీర్ నుంచి కన్యా కుమారి వరకు 5.33లక్షల సార్లు ప్రయాణించడంతో సమానమని పేర్కొన్నారు. ముంబయికి చెందిన కపిల్ కుమార్ పాండే అత్యధికంగా 10,703 ఆర్డర్‌లను డెలివరీ చేశారు. కోయంబత్తూరుకు చెందిన కాళీశ్వరి ఎం మహిళ 6,658 ఆర్డర్‌లను డెలివరీ చేసి అగ్రస్థానంలో నిలిచినట్లు నివేదిక పేర్కొంది.

# బూత్ కమిటీలు త్వరగా పూర్తి చేయాలి..

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
భారతీయ జనతా పార్టీ షాద్ నగర్ మున్సిపాలిటీ బూత్ కమిటీలను త్వరితిగతిన పూర్తి చేయాలి అని రాష్ట్ర కార్గవర్గ సభ్యులు అందే బాబయ్య మున్సిపాలిటీ అధ్యక్షులు హరి భూషణ్ కి సూచించారు.మంగళవారం రోజు అందే బాబయ్య కార్యాలయంలో నిర్వహించిన పట్టణ సమేవేశం లో 80% పూర్తి ఐన కమిటీలను పరిశీలించడం జరిగింది మిగినిన



20% కమిటీలను రెండు రోజులో పూర్తి చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ర నాయకులు వంశీ కృష్ణ,జంబుల నర్సింహా,మల్చాలం రాము,బల్ రెడ్డి,శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షాకు వ్యతిరేకంగా పిసిసి ర్యాలీ

### ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహంనుంచి కలెక్టరేట్ వరకు నిరసన

### అమిత్‌షాను తొలగించాలని పిసిసి డిమాండ్

హైదరాబాద్,డిసెంబర్ 24 ప్రజావినికిడి:
రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై కేంద్రమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలను ఖండిస్తూ తెలంగాణ కాంగ్రెస్ నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం నుంచి హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ముఖ్యనేతలు కొప్పుల రాజు, అనిల్‌కుమార్, వీహెచ్, రోహిన్‌రెడ్డితో పాటు పెద్ద ఎత్తున కార్యక్రతలు పాల్గొన్నారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా నేడు కాంగ్రెస్ నేతలు ఆందోళన కార్యక్రమాలు



నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా హైదరాబాద్‌లో రాష్ట్ర నేతలు నిరసన చేపట్టారు. అలాగే భువనగిరిలో ఎంపి చమల కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు నిరసన చేపట్టారు. ఖమ్మంలో భట్టి విక్రమార్కచ తుమ్మలలు నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా దేశ ప్రజల గుండెల్లో గాయమైందని.. తమకు దైవ సమానమైన అంబేద్కర్ గురించి అమిత్ షా చులకనగా మాట్లాడారని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ... రాజ్యాంగంపై నమ్మకమున్న ప్రతి పౌరునికి అమిత్ షా మాటలు బాధ పెట్టాయన్నారు. అమిత్ షాను సపోర్ట్ చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వైఖరి కూడా ప్రజలకు అర్థమైందన్నారు. రాష్ట్రపతి తలుపు కూడా తడతామన్నారు. అమిత్ షా మాట్లాడిన మాటలను వ్యతిరేకిస్తున్నామని టీపీసీసీ చీఫ్ అన్నారు. రాజ్యాంగాన్ని కించపరిచే లాగా అమిత్ షా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని తీసేసి మనుస్మృతి అమలులోకి తేవాలని బీజేపీ ప్రయత్నం చేస్తోందన్నారు. కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి మెమొరాండం ఇచ్చామన్నారు. అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని టీపీసీచీఫ్ మహేష్ గౌడ్ వెల్లడించారు. ఆర్ఎస్ఎస్, బీజేపీకి అంబేద్కర్‌పై ఎంత ద్వేషం ఉందో బయటపడిందని ఏఐసీసీ నేత కొప్పుల రాజు అన్నారు. దేశ ప్రజలకు వచ్చిన అన్ని హక్కులు అంబేద్కర్ వల్లే వచ్చాయన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండిస్తోందన్నారు. అమిత్ షాను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కొప్పుల రాజు డిమాండ్ చేశారు.

# జైపూరి కాలనీకి చెందిన యవత క్రీడా కార్యక్రమాలు..

ప్రజావినికిడి,(నాగోల్):
నాగోల్ డివిజనల్ లోనిజైపూరి కాలనీ కి సంబంధించిన యువత టోర్నమెంట్ ఆడడం జరిగింద.ఈ టోర్నమెంట్ను జివిఆర్ టీం విజయం సాధించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జైపూరి కాలనీ అధ్యక్షులు శ్యామల యాదగిరి పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు వేశారు. వారు మాట్లాడుతూ, యూత్ టోర్నమెంట్ ఆడుకోవడం చాలా



సంతోషంగా ఉన్నారు. యువత మంచిదారిలో ఉండాలని చెడు అలవాటులకు పాల్పడుద్దని వారు మాట్లాడారు.ఈ కార్యక్రమానకి గుమ్మడి వెంకట్ రెడ్డి మనోజ్ పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం రోజు ఈ టోర్నమెంట్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.యువత మంచి ఆలోచనతో టోర్నమెంట్ అడుకోవడం చాలా బాగుందని అన్నారు.జైపూరి కాలనీ కాలనీ కి చెందిన జి.వి.ఆర్ టీం విజయం సాధించినందుకు నాకు ఎంతో సంతోషకరంగా ఉంది అని అన్నారు. యువత చెడు అలవాట్లకు పాటుపడకుండా మంచి ఆలోచన అన్నారు.ఈ ఈ యొక్క మంచి ఆలోచన వచ్చిన మనోజ్ కు మనస్ఫూర్తిగా అభినంద నలు తెలియజే స్తూ సెకండ్ టీం కూడా చాలా మంచిగా ఆడినారు వాకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజే సుకున్న యొక్క విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.


ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# అక్రిడిటేషన్ జారీలో తీవ్ర అలసత్వం

## ప్రజా పాలన అంటే ఇదేనా : గౌటి రామకృష్ణ..

- మీడియా అకాడమీ, ప్రభుత్వ వైఫల్యాలపై తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మండిపాటు..
- కొత్త కార్డుల జారీకి ఇంకెన్నాళ్లు కావాలి ?
- జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇచ్చిన నిధి ఎంత ? ఖర్చు చేసింది ఎంత ? మిగిలింది ఎంత ?
- వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని టిజేఎస్ఎస్ డిమాండ్..
- కేసీఆర్ ఇచ్చిన రూ.100 కోట్లు ఉన్నాయా లేక హాంఫట్ అయ్యాయా ?
- అనారోగ్యానికి, ప్రమాదాలకు గురైన జర్నలిస్టులకు ఆర్థిక సహాయం ఇచ్చే ఉద్దేశం ఉందా లేదా ?
- ప్రతి జిల్లాలో డిపిఆర్ఓ సమక్షంలో రాత పరీక్షలు నిర్వహించి జర్నలిస్టులకు శాశ్వత అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి..
- గత ప్రభుత్వంలో జర్నలిస్టులను నిర్లక్ష్యం చేశారనే ప్రభుత్వాన్ని మార్చాం..
- కొత్త ప్రెస్ అకాడమీ చైర్మన్ గత సర్కారు విధానాలను, అల్లం నారాయణ పద్ధతులనే కొనసాగిస్తున్నారా ?
- కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనూ జర్నలిస్టులకు ఆరోగ్య, భద్రత ఉద్యోగ భద్రత లేదు..
- పాత్రికేయుల సమస్యలు తీరేవరకు  పోరాటం ఆగదు : తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం..



GOVERNMENT OF TELANGANA
INFORMATION AND PUBLIC RELATIONS DEPARTMENT :: HYDERABAD

From,
The Spl. Commissioner,
Information & Public Relations Dept.,
A.C. Guards, Hyderabad.

To,
All the DMAC Chairmen &
District Collectors,
Telangana State.

Letter No. 003491/MR/2024, date:24.12.2024.

Sir,

Sub:- I&PR Dept., - Media Relations Section – Extension of the validity period of the existing State and District Journalists accreditation cards from 01.01.2025 for a period of (3)months i.e upto 31.03.2025– Reg.
Ref:- Govt.Memo.No.6653/I&PR/2024, dated: 24.12.2024 E.O. Spl. Secretary to Government, GA (I&PR) Department.
***

I am to inform that the validity of accreditation cards issued to the working journalists is going to expire on 31.12.2024. The Special Committee constituted for reviewing the Telangana Media Accreditation Rules -2016 issued vide G.O. Rt. No. 1395 GA (I&PR) dated: 18.10.2024 is submitting their recommendations shortly.

After issue of government orders with fresh guidelines the I&PR department shall issue notification inviting working journalists to apply online for issuing the accreditation cards.

To avoid inconvenience for the working journalists, the validity of accreditation cards is being extended for a period of (3) months i.e. upto 31.03.2025.

Therefore, I request you to extend the validity period of the existing district journalist accreditation cards from 01.01.2025 for a period of (3) months i.e. upto 31.03.2025.

Yours Faithfully
Sd/- Dr. S. Harish
Spl. Commissioner

Copy to
The Chairman, Media Academy of Telangana State for Information.
The Regional Joint Director, Multi Zone-I & Multi Zone-II for information.
All the DPRO's in the State for information and necessary action.

// F.B.O//

Addl. Director (FAC)

ప్రజావినికిడి,(హైదరాబాద్):
తెలంగాణ ప్రభుత్వం జారీ చేసే అక్రెడిటేషన్ కార్డులు ఇంకా ఎంత కాలం పొడిగిస్తారని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం మండిపడింది. ఇప్పటికే అనేక దఫాలుగా 3 నెలల చొప్పున పొడిగించుకుంటూ కాలం వెళ్లదీశారు అని సంఘం ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త కార్డుల జారీ ప్రక్రియలో ఇప్పటికే చాలా ఆలస్యం అయిందని , మరోసారి పాత కార్డులను పొడిగించడం అంటే నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు హ్యాండ్ ఇవ్వడమే అని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రభుత్వమిచ్చే గుర్తింపు కార్డులు పక్కదారికి పట్టకుండా పటిష్ట ప్లాన్ సిద్ధం చేసి 2 నెలల్లో రాష్ట్రంలోని జర్నలిస్టు అందరికీ అందించాలని ఇప్పటికే ఎన్నో సార్లు ఐ అండ్ పిఆర్ కమిషనర్, ప్రెస్ అకాడమీ చైర్మన్'కి విజ్ఞప్తి చేశామన్నారు. అయినా ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

గతంలో ఉన్న లోపభూయిష్టమైన విధివిధానాలను, కాంగ్రెస్ హయాంలో కఠినతరం చేస్తూ డిగ్రీ పాసైన వాళ్లకు డిపి ఆర్ఓల సమక్షంలో రాత పరీక్షలు నిర్వహించాలని కోరారు. ఈ పద్ధతిలోనే అసలైన జర్నలిస్టులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.

ఇలా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేస్తే సరిపోయే దానికి నెలలు నెలలు పొడిగించుకుంటూ పోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం,ప్రెస్ అకాడమీ చర్యలతో పాత్రికేయులు విస్మయం చెందుతున్నారని రామకృష్ణ అన్నారు.

గత ప్రభుత్వంలో 10 సంవత్సరాలు ప్రెస్ అకాడమీ చైర్మన్ గా రాజ్యం ఏలిన అల్లం నారాయణ జర్నలిస్టు వ్యవస్థను అధోగతి పాలు చేశారని,ఆనాటి సీఎం కెసిఆర్ జర్నలిస్టు సంక్షేమం కోసం ఇచ్చిన రూ.100 కోట్ల ఫండ్ ఏమైందో పాత్రికేయులకు వివరించాలన్నారు.

ప్రస్తుతం ప్రెస్ అకాడమీ చైర్మన్ గా ఉన్న శ్రీనివాస్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టిన నాటికి రూ.100 కోట్లలో ఎంత డబ్బు ఉందో,ఇప్పటికీ ఎంత ఖర్చు చేశారో శ్వేత పత్రం ద్వారా చెప్పాలని కోరారు. లేకుంటే ఏరి కోరి తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వంపై సమాజంలో తప్పుడు అభిప్రాయం కలుగుతుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన నిధి పూర్తిగా పక్కదారి పట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు.

వేలాది జర్నలిస్టులు అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేరడం, ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోవడం జరుగుతున్నా, ప్రెస్ అకాడమీ నుంచి చిల్లిగవ్వ కూడా ఇవ్వడం లేదంటే ఏ స్థాయిలో అక్రమాలు జరుగుతున్నాయో జర్నలిస్టు మిత్రులు అర్థం చేసుకోవాలన్నారు.

కాంగ్రెస్ రావాలి మార్పు కావాలి అన్న నినాదంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్, జర్నలిస్టుల బతుకుల్లో ఎలాంటి మార్పు తేలేకపోయిందని మండిపడ్డారు.

అనారోగ్యంతో ఆసుపత్రిల పాలైన జర్నలిస్టులకు కనీసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆసుపత్రి ఖర్చులను పూర్తిగా తిరిగి అందించాలని ఒక మంత్రి కానీ,ప్రెస్ అకాడమీ చైర్మన్ కానీ, కమీషనర్ కానీ ఇప్పటివరకు ప్రకటించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.

రేవంత్ ప్రభుత్వం కూడా జర్నలిస్టులను పూర్తి నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారని, ఇది ప్రభుత్వానికి మంచిది కాదని హెచ్చరించారు.

గడిచిన సంవత్సర కాలంలో కేవలం విధివిధానాలను ఖరారు చేయడానికి కూడా చేతకాకపోతే అధికార యంత్రాంగం ఏం పని చేస్తోందో ప్రజలకు, పాత్రికేయులకు అర్థం అవుతుందన్నారు.

జర్నలిజం ప్రవేశ విద్య అభ్యసించిన వారికి డిగ్రీ పాసైనవారికి జర్నలిజం వృత్తిలో ఉన్న ప్రతి వ్యక్తికి వారి జిల్లా పరిధిలో ఉన్న డిపిఆర్వోల సమక్షంలో రాత పరీక్ష నిర్వహించి అక్రిడేషన్ కార్డు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో అక్రిడేషన్ కార్డులను అంగట్లో సరుకులను అమ్ముకున్నట్లు అమ్ముకుని , దుర్వినియోగం అవుతాయని హెచ్చరించారు. ఎలాంటి అర్హత లేని వాళ్లకు 20వేల నుండి 50 వేల వరకు అమ్ముకొని పత్రిక యజమాన్యాలు సొమ్ము చేసుకుంటున్నాయని జనరల్ సెక్రెటరీ గౌటి రామకృష్ణ పేర్కొన్నారు. ఇప్పటికైన తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల చిత్తశుద్ధి వైఖరితో అక్రిడేషన్ కార్డులను జారీ చేయడంతోపాటు వాళ్లకు జారీ చేసే హెల్త్ కార్డులు ప్రతి ఆసుపత్రిలో ఉపయోగపడే విధంగా ఇవ్వాలని లేని పక్షంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆసుపత్రి ఖర్చులను పూర్తిగా భరించాలని గౌటి రామకృష్ణ కోరారు.

# సైబర్ క్రైమ్‌పై ఎక్కువ దృష్టి

### సైబరాబాద్‌లో ల్యాండ్ కేసులు ఎక్కువ
### తమ పరిధి మేరకు సమస్యలు పరిష్కరించాం
### వార్షిక నివేదికను వెల్లడించిన సైబరాబాద్ సిపి మహంతి



హైదరాబాద్,డిసెంబర్ 24 ప్రజావినికిడి: సైబరాబాద్‌లో ల్యాండ్ కేసులు ఎక్కువగా ఉంటాయని.. తమ లిమిట్‌ను బట్టి పరిష్కరించామని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి అన్నారు. ఈ సంవత్సరం సైబర్ క్రైమ్, ఎకనామిక్ అఫెన్స్ వింగ్ పై ఎక్కువ దృష్టి పెట్టామని తెలిపారు. వచ్చే సంవత్సరం నుంచి పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ప్రతి ఫిర్యాదుపైన కేసు నమోదు చేస్తామని సీపీ తెలిపారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో నేరాలపై వార్షిక నివేదిక- 2024ను  సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. మంగళవారం మీడియాతో సీపీ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం మొత్తం 37 వేల 600 కేసులు నమోదు చేశామని తెలిపారు. సైబర్ క్రైమ్ 32 శాతం పెరిగిందన్నారు. సైబర్ క్రైమ్‌లో 11914 కేసులకు గాను రూ.70 కోట్ల అమౌంట్ రికవరీ అయ్యిందన్నారు. డిజిటల్ క్రైమ్ కూడా బాగా పెరిగిందన్నారు. 8 వేల మొబైల్స్ రికవరీ చేసి బాధితులకు ఇచ్చామని తెలిపారు. అలాగే నార్కోటిక్ కేసులు కూడా పెరిగాయన్నారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్ 421 కేసుల్లో 24 కోట్ల 92 లక్షల విలువ చేసే మత్తుపదార్థాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ ఎన్‌డీపీఎస్ కేసుల్లో 954 మందిని అరెస్ట్ చేశామన్నారు. 805 రోడ్డు ప్రమాదాలలో 842 మంది మృతి చెందారని తెలిపారు. చలాన్స్‌లో సైబరాబాద్ కమిషనరేట్ రికార్డ్ కొట్టింది. చలాన్స్ ద్వారా 111 కోట్ల 81లక్షల 71వేల 245 రూపాయలు వసూలు చేసినట్లు సీపీ వెల్లడించారు. ఎకనామిక్ కు సంబంధించి 90 కేసులలో 5 కోట్ల, 29 లక్షల ప్రాపర్టీ అటాచ్ చేశామని తెలిపారు. 541 షీ టీం కేసులు నమోదు అయ్యాయన్నారు. సైబర్ క్రైమ్‌కు సంబంధించి జనవరి నుంచి లక్ష యాభై వేల వరకు లోకల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వొచ్చన్నారు. లక్షా యాభై దాటితేనే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. బీఎన్ఎస్ యాక్ట్ ఫస్ట్ ఎఫ్ఐఆర్ రాజేంద్రనగర్‌లో నమోదు అయ్యిందన్నారు. బీఎన్ఎస్ యాక్ట్ వచ్చాక మొత్తం 14 వేల 250 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక దృష్టి పెట్టామని, కొన్ని బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి ట్రాఫిక్‌ను కంట్రోల్ చేస్తున్నామన్నారు. ఈవెంట్స్ పర్మిషన్ కోసం పర్మిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్ తీసుకొచ్చామని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు.

# రూ.5లక్షలు లంచం తీసుకుంటూ చిక్కిన సబ్ కలెక్టరేట్ ఉద్యోగులు



వికారాబాద్ డిసెంబర్ 24 ప్రజావినికిడి::
జిల్లా తాండూరు ఆర్డీవో కార్యాలయంలో రూ. 5 లక్షల లంచం తీసుకుంటుండగా ఇద్దరు అధికారులు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు పట్టుబడ్డారు. హైదరాబాద్ సిటీ యూనిట్–1 అధికారులు సోమవారం రాత్రి తెలిపిన వివరాల ప్రకారం.. దుద్యాల మండలం దుద్యాల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సర్వే సంఖ్య 369లోని 6.26 గుంటల భూమిని ఎల్ఎఫ్ రోడ్డు నుంచి పట్టాభూమికి మార్చాలని కొద్ది రోజులు క్రితం పరిపాలన అధికారి దానయ్య, సీనియర్ అసిస్టెంట్ మాణిక్ రావును కోరారు. ఇందుకు రూ. 5లక్షలు కావాలని డిమాండ్ చేశారు.ఆ మేరకు అతను అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. సోమవారం సాయంత్రం 6.45 గంటలకు ఆర్డీవో కార్యాలయంలో అతను నిర్ణీత డబ్బును అధికారులకు అందజేయగానే ఏసీబీ వల వేసి పట్టుకుంది. కేసులో ఎ–1గా నమోదైన వై. దానయ్య నుంచి లంచం డబ్బు మొత్తం స్వాధీనం చేసుకున్నారు. చేతి వేళ్లను రసాయన మందులతో కడిగిస్తే అనుకూల ఫలితం వచ్చింది. ఏ–2గా మాణిక్ రావును గుర్తించి ఇద్దరినీ అరెస్టు చేశారు. హైదరాబాద్లోని నాంపల్లి ఎస్పీఈ, ఏసీబీ న్యాయస్థానం స్పెషల్ జడ్జి ముందు వీరిని హాజరు పరుస్తామన్నారు. కేసు విచారణలో ఉందని అధికారులు తెలిపారు. డబ్బుతో పట్టు బడిన ఇద్దరు అధికారులను రాత్రి 11 గంటలు దాటినా ఆర్డీవో కార్యాలయంలో విచారించారు. ఈ ఘటన జిల్లాలో చర్చనీయాంశమైంది.

# అంబేద్కర్ పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు  వెంటనే రాజీనామా చేయాలి...



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):పార్లమెంట్ సమావేశాలలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యంగా నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ని ఉద్దేశించి మాట్లాడిన మాటలను ఖండిస్తూ వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలనీ మరియు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్  పై అమితాషా మాట్లాడిన మాటలపట్ల క్షమాపన చెప్పాలని డిమాండ్ చేస్తూ  లేనిచో వెంటనే అమితాషా ను మంత్రి వర్గం నుండి భర్త్ రఫ్ చేయాలనీ అధిష్టానం పిలుపు మేరకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు  ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి .కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ . టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతిరెడ్డి. మేడ్చల్ మల్కాజిగిరి డి.సి.సి ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్, నాయకులు ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు డాక్టర్ జేమ్స్.125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ లాయక్.బి అనిల్ రెడ్డి.డి అరుణ్.ఎండీ గఫ్ఫార్ తదితరులు  పాల్గొన్నారు.

# నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### : ఎమెల్సీ శంభీపూర్ రాజు..




ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు మరియు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. వారు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా వివిధ శుభకార్యాలు హాజరు కావాలని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు పలు ఆహ్వాన పత్రికలను  అందజేశారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# కూటమి ప్రభుత్వం ఏం సాధించిందని కార్పొరేటర్లు టీడీపీలోకి వెళుతున్నారు?

## : కడప కార్పొరేటర్లతో జగన్

### ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా

### భవిష్యత్తులో మనందరికీ మంచి రోజులు వస్తాయని వ్యాఖ్య



కడపడిసెంబర్ 24 ప్రజావినికిడి:
వైసీపీకి చెందిన కడప మున్సిపల్ కార్పొరేటర్లతో ఆ పార్టీ అధినేత జగన్ ఈరోజు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఇడుపులపాయలో జరిగిన ఈ సమావేశంలో జగన్ మాట్లాడుతూ... ఇటీవల పార్టీ మారిన కార్పొరేటర్లను వారి విజ్ఞతకే వదిలేద్దామని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏం సాధించిందని కార్పొరేటర్లు టీడీపీలోకి వెళుతున్నారని ప్రశ్నించారు. ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉంటానని... సమస్యలు ఉంటే కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి దృష్టికి తీసుకురావాలని సూచించారు. గతంలో తాను కూడా 16 నెలలు జైల్లో ఉన్నానని... తన బెయిల్ కోసం తన భార్య ఎంతో ఇబ్బంది పడిందని జగన్ చెప్పారు. తాను పడ్డ బాధలు ఈ ప్రపంచంలో ఇంకెవరూ పడి ఉండరని అన్నారు. ఎవరూ పార్టీ మారాల్సిన అవసరం లేదని... తాను మళ్లీ సీఎం అయితే మీ ఇంట్లో కుటుంబ సభ్యుడు సీఎం అయినట్టేనని చెప్పారు. భవిష్యత్తులో మనందరికీ మంచి రోజులు వస్తాయని తెలిపారు. ఆ తర్వాత కార్పొరేటర్లతో వేర్వేరుగా మాట్లాడారు.

# అక్రమంగా నియమితులైన 410 మంది ఉద్యోగులను తొలగిస్తున్నాం

### గడువులోగా డబ్బు చెల్లించకపోతే రామ్ గోపాల్ వర్మపై కేసు పెడతాం: జీవీ రెడ్డి

### ఏపీ ఫైబర్ నెట్ ప్రస్తుత చైర్మన్ జీవీ రెడ్డి మీడియా సమావేశం

### గత ప్రభుత్వ హయాంలో ఫైబర్ నెట్ లో అక్రమాలు జరిగాయన్న జీవీ రెడ్డి



అమరావతి డిసెంబర్ 24 ప్రజావినికిడి:
ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఏపీ ఫైబర్ నెట్ లో గత ప్రభుత్వం అక్రమాలకు పాల్పడిందని అన్నారు. ఫైబర్ నెట్ నుంచి దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు అక్రమంగా రూ.1.15 కోట్లు చెల్లించారని తెలిపారు. ఆ డబ్బు తిరిగి ఇచ్చేందుకు 15 రోజుల గడువుతో రామ్ గోపాల్ వర్మకు నోటీసులు కూడా ఇచ్చామని వెల్లడించారు. గడువులోగా డబ్బు చెల్లించకపోతే వర్మపై కేసు పెడతామని స్పష్టం చేశారు. ఫైబర్ నెట్ లో కోట్ల రూపాయల మేర నిధులు దుర్వినియోగం చేశారని జీవీ రెడ్డి తెలిపారు. గత సర్కారు ఏపీఎస్ఎఫ్ఎల్ కు రూ.12 కోట్ల అప్పుతో పాటు, రూ.900 కోట్ల బకాయి పెట్టిందని వెల్లడించారు. ఇక, గత ప్రభుత్వ హయాంలో అర్హత లేని ఫైబర్ నెట్ లో అక్రమంగా నియమించారని జీవీ రెడ్డి ఆరోపించారు. కొందరు ఫైబర్ నెట్ లో అక్రమంగా నియమితులయ్యారని, వారు వైసీపీ నేతల ఇళ్లలో పనులు చేశారని వివరించారు. అక్రమంగా నియమితులైన 410 మంది ఉద్యోగులను తొలగిస్తున్నామని ప్రకటించారు. అక్రమంగా ఉద్యోగులను నియమించిన వారికి లీగల్ నోటీసులు పంపుతామని, ఎక్కువగా మాట్లాడితే వేతనాల రికవరీ సహా కేసులు కూడా పెడతామని జీవీ రెడ్డి హెచ్చరించారు.

# ప్రతి రాష్ట్ర రాజధానిలో తిరుమల శ్రీవారి ఆలయాలు నిర్మిస్తాం

### - టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

తిరుమల,డిసెంబర్ 24 ప్రజావినికిడి:
దేశంలోని ప్రతి రాష్ట్ర రాజధానిలో టీటీడీ ఆలయాలు నిర్మిస్తామని చెప్పారు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు . స్విమ్స్ హస్పిటల్‌కి జాతీయ హోదా కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తామని అన్నారు. తిరుమల పర్యటనలో భక్తుల ఆరోగ్య సమస్యలు గుర్తించి సేవలు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తిరుమల అన్నమయ్య భవన్ లో 6 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన టీటీడీ పాలకమండలి సమావేశ వివరాలను ను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఈవో శ్యామలరావుతో కలసి మీడియాకు వెల్లడించారు. భక్తులకు అందించే సేవలపై ఫీడ్‌బ్యాక్‌ను ఏపీ డిజిటల్ సహకారంతో స్వీకరించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.
సాధారణ భక్తులకు తక్కువ సమయంలో శ్రీవారి దర్శనం కలిగించేలా ఏఐ టెక్నాలజీ సాయం తీసుకోవడంపై కసరత్తు చేస్తున్నామని, ఏఐ టెక్నాలజీ అందించే పలు విదేశీ కంపెనీల డెమోలను పరిశీలిస్తున్నామని చెప్పారు. ఇవాళ కూడా రెండు కంపెనీల ప్రజంటేషన్ ను పరిశీలించామని, మిగతా కంపెనీల కాన్సెప్టులను కూడా పరిశీలించి మరో రెండు మూడు నెలల్లో సౌలభ్యమైన విధానాన్ని అమలు చేస్తామని బీఆర్ నాయుడు వివరించారు. తిరుమలలో



ఉన్న హోటల్స్ టెండర్ల కేటాయింపులో మార్పులు చేస్తున్నామని అన్నారు. భక్తుల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతుండటంతో అన్నప్రసాదంలో అదనంగా 258 మంది సిబ్బందిని నియమిస్తున్నట్లు ప్రకటించారు..ఇక, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఈ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు.

### ఆ నిర్ణయాలు ఇవే

%ప్రతి రాష్ట్ర రాజధానిలో వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం
టీటీడీ నిర్వహణలో ఉన్న తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి జాతీయ హోదా కల్పించాలని కేంద్రానికి లేఖ పంపాలని నిర్ణయం. జాతీయ స్థాయి హోదా లభిస్తే పేదలకు మరింత విస్తృతంగా సేవలు.
టీటీడీ వైద్య విభాగంలో అవసరం మేరకు సిబ్బందిని నియమించుకోవాలని నిర్ణయం
అన్నప్రసాదం విభాగంలో 258 మందిని కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించుకోవాలని నిర్ణయం
ప్రముఖ బ్రాండెడ్ హోటళ్ల యాజమాన్యాలకు తిరుమలలో క్యాంటీన్ టెండర్లు
టెండర్ నియమావళి మార్చి ప్రముఖ హోటళ్లకు కాంట్రాక్టు అప్పగించాలని నిర్ణయం
భక్తుల ఆరోగ్య రీత్యా తిరుమలలో ఫుడ్ సేఫ్టీ శాఖ ప్రారంభం
ఫుడ్ సేఫ్టీ శాఖ అధికారులతో నిత్యం తిరుమలలోని ప్రైవేటు హోటళ్లలో ఆహార పదార్థాల తనిఖీలు
తిరుపతిలోని కంచి కామకోటి పీఠం వారి సంప్రదాయ పాఠశాలకు ఎస్వీ విద్యా దాన ట్రస్టు ద్వారా రూ.2 కోట్ల నిధుల మంజూరుకు నిర్ణయం
6 టాయిలెట్ బ్లాక్స్ నిర్మాణానికి రూ.3.36 కోట్ల నిధులు మంజూరు
ఏపీ డిజిటల్ కార్పొరేషన్ సేవలను ఉపయోగించుకోవాలని, తిరుమలకు వచ్చే భక్తుల నుంచి డిజిటల్ టెక్నాలజీ ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని నిర్ణయం
ముంబయిలో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం నిర్మాణానికి కేటాయించిన స్థలం లీజు ధర రూ.20 కోట్ల నుంచి తగ్గించాలని మహారాష్ట్ర ప్రభుత్వానికి లేఖ పంపాలని నిర్ణయం
శారద పీఠానికి కేటాయించిన స్థలాన్ని వెనక్కి తీసుకోవాలని నిర్ణయం

# వర్సిటీల ప్రక్షాళనకు శ్రీకారం

### వర్సిటీలకు వీసీల నియామకంపై దృష్టి సారించిన మంత్రి నారా లోకేశ్

### గత ప్రభుత్వ హయాంలో రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారాయంటూ విమర్శలు

### వర్సిటీల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

### కీలక సంస్కరణలకు కృషి

అమరావతి,డిసెంబర్ 24 ప్రజావినికిడి:
గత ప్రభుత్వ హయాంలో రాజకీయ పునరావాస కేంద్రాలుగా తయారైనట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న యూనివర్సిటీలను సరస్వతీ నిలయాలుగా



మార్చేందుకు కృషి చేస్తున్నామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పలు సందర్భాల్లో చెప్పారు. ఈ మేరకు అనేక కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలోని 17 విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యావంతులను వైస్-చాన్స్ లర్లుగా నియమించేందుకు నోటిఫికేషన్లు ఇచ్చి, సెర్చి కమిటీలను ఏర్పాటు చేశారు. అంతేకాదు, సమర్థ్ యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అన్ని యూనివర్సిటీల్లో అమలు చేసేలా ఆదేశాలిచ్చారు.
రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ మెరుగుదలకు వ్యూహాత్మక ఫ్రేమ్‌వర్క్, మెంటర్‌షిప్ కమిటీలు ఏర్పాటుచేశారు. సమగ్ర పరీక్షల నిర్వహణ వ్యవస్థ ద్వారా పరీక్ష ప్రక్రియల ఆటోమేషన్ కోసం దశలవారీ ప్రణాళిక రూపొందించారు. మెరుగైన యూనివర్సిటీ మేనేజ్ మెంట్ సిస్టమ్ అమలుకోసం డిల్లీ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతోపాటు ఈ-సమర్థ్ వ్యవస్థ ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో పురోగతిలో ఉంది. రాష్ట్రంలో ప్రస్తుతం 22% కళాశాలలు న్యాక్ గుర్తింపు పొందగా, 2028 నాటికి నూరుశాతం %చీూూజ% అక్రిడిటేషన్ సాధించేందుకు చురుకైన ప్రయత్నాలు జరుగుతున్నాయి. మూడు కొత్త కాలేజిలతో సహా 22 ప్రభుత్వ కళాశాలలకు స్వయంప్రతిపత్తి హోదా కల్పించారు.




### పండగలో క్రిస్మస్ ట్రీకి ప్రత్యేకత
### ఒక్కోదేశంలో ఒక్కోలా పండగ నిర్వహణ

హైదరాబాద్,డిసెంబర్ 24 ప్రజావినికిడి:
క్రిస్మస్ పండుగ రానే వచ్చింది. దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ శోభ కనినిస్తోంది. మిగతా పండుగలకన్నా క్రిస్మస్ కాస్త ప్రత్యేకం. ఎందుకంటే క్రిస్మస్ వేడుకలను కచ్చితంగా ఇలానే జరుపుకోవాలనే నియమాలేమీ ఉండవు. కొన్ని దేశాల్లో క్రిస్మస్‌కు పదిపదిహేను రోజుల ముందు నుంచే వేడుకలు మొదలైతే, కొన్ని దేశాలు పండుగ తర్వాత కూడా అందరిలో ఆ ఆనందాల్ని నింపుతాయి. ఈ పండుగలో ప్రధానంగా కనిపించేది క్రిస్మస్ ట్రీ. ప్రతీ ఇంట్లో క్రిస్మస్ ట్రీని రకరకాలుగా అలంకరించి, దీపాల వెలుగులతో నింపేస్తుంటారు. అయితే క్రిస్మస్ ట్రీ అన్నిచోట్ల ఒకేలా ఉండదు. ఒక్కో దేశంలో ఒక్కో ప్రత్యేకతతో ఉంటుంది. అంతేకాదు, కొన్ని దేశాల్లో ట్రీ తోపాటు క్రిస్మస్ జరుపుకునే విధానం కూడా వేరేగా ఉంటుంది. ఐర్లాండ్‌లో పిల్లలు క్రిస్మస్‌ను వేరే తీరులో జరుపుకుంటారు. ప్రతిరోజూ రాత్రి పడుకోబోయే ముందు తమ పడక గది కిటికీ పక్కన షూ పెట్టి నిద్రపోతారు. మర్నాడు ఆ ప్రదేశంలో వారికి ఒక క్రిస్మస్ గిఫ్ట్ ఉంటుందని నమ్ముతారు. ఆ గిఫ్ట్ సైజు అంతకుముందురోజు పిల్లల ప్రవర్తన బట్టి ఉంటుందట. ఇక్కడ క్రిస్మస్ ట్రీని 'ఉలే లాడ్స్' అనే క్రిస్మస్ తాత ఆకారంలో ఉండే బొమ్మలతో, గుండ్రటి బంతులతో అలంకరిస్తారు. ఇటలీలో శాంటాక్లాజ్ కోసం పిల్లలు ఎదురుచూడరు. దానికి బదులు జనవరి 5న 'లా బెఫానా', 'క్రిస్మస్ విచ్' రాక కోసం ఎదురుచూస్తారు. ఇక్కడ క్రిస్మస్ ట్రీని వాళ్లే తయారు చేసిన చిన్నచిన్న బొమ్మలు, క్రాఫ్ట్‌తో అలంకరిస్తారు. ఇక ఆస్ట్రేలియాలో సముద్రపు గవ్వలు, ఫ్రాన్స్‌లో ఫ్రూట్స్, జర్మనీలో కొవ్వొత్తులు, నెదర్లాండ్స్ బిస్కట్స్ ఇలా ప్రపంచ దేశాలన్నీ క్రిస్మస్‌ను తమ సంప్రదాయాలు, జీవనశైలికి అనుగుణంగా రకరకాలుగా జరుపు కుంటాయి. ఇక్కడ కూడా కూడా క్యాండీ స్టిక్స్, స్టార్స్, చా÷-లకెట్స్, కలర్ రిబ్బన్స్ ఉపయోగించి క్రిస్మస్ ట్రీసు రకరకాలుగా అలంకరించుకోవచ్చు. క్రిస్మస్ అమెరికాలో ముఖ్యమైన పండుగ.రెండు వారాల ముందు నుంచే క్రిస్మస్ సందడి ప్రారంభమవుతుంది. అక్కడ క్రిస్మస్ ట్రీ అలంకరణకు ఎంతో ప్రాధాన్య మిస్తారు. వాళ్లు ముఖ్యంగా పాప్ కార్న్?ని క్రిస్మస్ ట్రీ అలంకరణకు వాడతారు. పూలమాల లాగా పాప్ కార్న్‌ని దారానికి అల్లి దానిని క్రిస్మస్ చెట్టుకి చుడతారు. ట్రీ చుట్టూ రంగు రంగుల లైట్లు అమర్చి వెలుగులతో మెరిసిపోయేలా తయారు చేస్తారు. జపాన్‌లో అయితే క్రిస్మస్‌కు హాలిడే కూడా ఉండదు. అయినా.. అక్కడివాళ్లందరు ఈ పండుగను ఎంతో



సరదాగా జరుపుకుంటారు. వీళ్లు క్రిస్మ స్ ట్రీకి అలంకరణగా ఓరిగామి బర్డ్స్ ని వాడతారు. ఈ బర్డ్స్ ని పేపర్‌తో తయారుచేస్తారు. బుల్లి పిట్టల్లాగా ఉండే ఈ బర్డ్స్ ని ఇంట్లోనే తయారు చేస్కోవచ్చు. ఉక్రెయిన్‌లో క్రిస్మస్ వేడుకల్లో అలంకరణ జోష్ బాగా ఉంటుంది. అవి అమెరికాలో జరుపుకునే హాలోవీన్ అలంకరణకు దగ్గరగా ఉంటాయి. అంతేకాదు. క్రిస్మస్ ట్రీలను సాలెగూళ్లతో ఎంతో అందంగా అలంకరిస్తారు. ఇవి మిగతా క్రిస్మస్ ట్రీస్ కన్నా చాలా భిన్నంగా ఉంటాయి. సాలెగూళ్లతో అలంకరించే సంప్రదాయానికి అక్కడి జానపద కథ కారణమని చెబుతారు.

# 2040 నాటికి చంద్రుడిపైకి వ్యోమగాములను పంపిస్తాం

## : ఇస్రో చైర్మన్ సోమనాథ్



డిసెంబర్ 24 ప్రజావినికిడి:
2040 నాటికి చంద్రుడి పైకి వ్యోమగాములను పంపాలని లక్షంగా పెట్టుకున్నట్టు ఇస్రో ఛైర్మన్ సోమ్‌నాథ్ వెల్లడించారు. జాతీయ మీడియా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతరిక్షరంగంపై వెచ్చిస్తున్న ప్రతి రూపాయి ఖర్చుకు రూ. 2.52 ఆదాయం పొందుతున్నట్టు వివరించారు. అంతరిక్ష పరిశోధనలు, ఆవిష్కరణల కోసం మోడీ ప్రభుత్వం రూ. 31 వేల కోట్లు కేటాయించిందని, రాబోయే 15 ఏళ్లలో ఇస్రో చేపట్టనున్న ప్రయోగాల కోసం ఈ నిధులను వెచ్చించనున్నట్టు పేర్కొన్నారు. 2035 నాటికి సొంత స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేసుకోవాలనే లక్షంతో ఉన్నామని, దీనికోసం 2028లో తొలి మాడ్యూల్‌ను నింగిలోకి పంపిస్తామని, 2035 నాటికి పూర్తి స్థాయిలో స్పేస్ స్టేషన్ అందుబాటు లోకి వస్తుందన్నారు.

# మోహన్ బాబు అరెస్టుకు రంగం సిద్ధం

డిసెంబర్ 24 ప్రజావినికిడి:
సినీనటుడు మోహన్‌బాబుకు ఇచ్చిన మధ్యంతర బెయిల్ పిటిషన్ హైకోర్టు కొట్టివేయడంతో అరెస్టు చేసేందుకు రాచకొండ పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. జల్‌పల్లిలోని తన ఇంటి వద్ద మోహన్‌బాబు ఓ మీడియా ఛానల్ రిపోర్టర్‌పై దాడి చేయడంతో పహాడీషరీఫ్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. కేసు నమోదు చేయడంతో మోహన్‌బాబు తనను అరెస్టు చేయవద్దని డిసెంబర్ 24వ తేదీ వరకు మినహాయింపు తీసుకున్నాడు. గడువు



ముగుస్తుండడంతో మోహన్‌బాబు బెయిల్ కోసం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయస్థానం మోహన్‌బాబు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ క్రమంలోనే 24వ తేదీ తర్వాత మోహన్‌బాబుకు నోటీసులు ఇస్తామని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు తెలిపారు. తర్వాత చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, నోటీసులకు స్పందించకుంటే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అయితే విచారణకు వచ్చేందుకు సమయం కావాలని మోహన్ బాబు కోరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా కోర్టుకు తన వయస్సు 78 ఏళ్ల అని కొన్ని అనారోగ్య సమస్యలు ఉన్నాయని తనకు బెయిల్ ఇవ్వాలని కోర్టును కోరాడు. విచారణలో భాగంగా ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుదీర్ఘ వాదనలు జరిగాయి. అనంతరం మోహన్ బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకుంది.

# ఆ రెండంటే చాలా చిరాకు



పదేళ్ల క్రితం సినిమా ఇండస్ట్రీలో మలయాళ మూవీ 'ప్రేమమ్'తో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్. ఈ పదేళ్ల కాలంలో మలయాళం, తెలుగు, కన్నడం, తమిళ్ భాషల్లో సినిమాలు చేసి అన్ని సౌత్ భాషల్లోనూ అభిమానులను సొంతం చేసుకున్నారు. ఉంగరాల జుట్టుతో వావ్ అనిపించే అందం ఈ అమ్మడి సొంతం. నటనతోనూ ఈ అమ్మడు మెప్పించిన విషయం తెల్సిందే. టాలీవుడ్‌లో యంగ్ హీరోలకి మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా పేరు దక్కించుకున్న ఈ అమ్మడు గత కొంత కాలంగా లేడీ ఓరియంటెడ్ సినిమాలను చేస్తూ మంచి పేరు సొంతం చేసుకుంటూ ఉంది. ఆకట్టుకునే అందం, పాత్రల ఎంపిక విషయంలో కాస్త తెలివి చూపించడం ద్వారా పదేళ్లు అయినా ఇండస్ట్రీలో వరుస సినిమాలు చేస్తుంది. ప్రస్తుతం ఈ అమ్మడు సోషల్ మీడియాలో భారీ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకుంది. దాదాపుగా 16 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో కలిగి ఉన్న ఈ అమ్మడు రెగ్యులర్‌గా అందాల ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. కానీ ఆ ఫోటోల్లో ఎక్కువ శాతం ఇష్టం లేకుండానే తీయించుకున్న ఫోటోలుగా చెప్పుకొచ్చింది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ తనకు ఫోటో షూట్స్ అంటే ఇష్టం ఉండదని చెప్పుకొచ్చింది. సినిమా ప్రమోషన్స్ కోసం ఇంటర్వ్యూలు అంటూ కెమెరా ముందు కూర్చోబెడతారు. అప్పుడు చాలా ఇబ్బందిగా ఉంటుంది. పదే పదే అవే ప్రశ్నలతో చాలా సార్లు చిరాకు తెప్పించిన సందర్భాలు ఉన్నాయి అంది. హీరోయిన్స్ అన్నప్పుడు అందాల ఆరబోత ఫోటో షూట్స్‌తో సోషల్ మీడియాలో కన్నుల విందు చేయాల్సి ఉంటుంది. అంతే కాకుండా ఎప్పుడూ వార్తల్లో ఉండాలి అంటే ఏదో ఒక మీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇవ్వాల్సి ఉంటుంది. కానీ అనుపమ మాత్రం ఆ రెండు అంటే తనకు చిరాకు అంటూ చెప్పడం విడ్డూరంగా ఉంది. ఆమెకు ఆ రెండు అంటే చాలా చిరాకు అయినా సినిమాల ప్రమోషన్స్ కోసం ఇంటర్వ్యూలు ఇవ్వడం, ఫోటో షూట్స్ ఇవ్వడం రెగ్యులర్‌గా చేస్తూ ఉంటుంది. తాజాగా ఆమె తన మనసులో మాట బయట పెట్టడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ముందు ముందు ఆమెను ఇంటర్వ్యూలు చేసే వారు కాస్త ఆలోచించాల్సి ఉంటుంది. కార్తికేయ 2, 18 పేజెస్, బటర్‌ఫ్లై సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ విజయాలను సొంతం చేసుకున్న అనుపమ పరమేశ్వరన్ ఈ ఏడాది ఈగల్, సైరన్, టిల్లు స్క్వేర్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. టిల్లు సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు ఆమె అందానికి మంచి మార్కులు పడ్డాయి. ఇక ఈ అమ్మడి చేతిలో ఆరు ఏడు సినిమాలు ఉన్నాయి. అందులో ఒకటి తెలుగు సినిమా కాగా మలయాళ, తమిళ్ సినిమాలు ఎక్కువ ఉన్నాయి. హీరోయిన్‌గా మరో పది సంవత్సరాలు కొనసాగాలి అంటే ఈ అమ్మడు అందాల ఆరబోత ఫోటో షూట్స్‌ను ఇష్టం లేకున్నా, చిరాకు అయినా కంటిన్యూ చేయాల్సిందే. సినిమాల ప్రమోషన్స్‌కి ఇంటర్వ్యూలు ఇవ్వాల్సిందే.

# బాలకృష్ణతో సందడి చేసిన వెంకటేశ్





నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యతగా వ్యవహరిస్తున్న సూపర్ హిట్ టాక్ షో 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే'. ఇప్పటికే మూడు సీజన్‌లు విజయవంతంగా కంప్లీట్ చేసుకున్న ఈ షో నాలుగో సీజన్‌లో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. నాలుగో సీజన్‌లో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు, అల్లు అర్జున్, తమిళ నటుడు సూర్యలతో పాటు నవీన్ పొలిశెట్టి తదితరులు వచ్చి సందడి చేశారు. ఇప్పుడు తాజాగా ఈ షోకి వెంకీ మామ రాబోతున్నాడు. ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌లో భాగంగా.. వెంకటేశ్ 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే'షోకి వచ్చి సందడి చేశాడు. వెంకటేశ్‌తో పాటు అన్న సురేష్ బాబు, దర్శకుడు అనిల్ రావిపూడి కూడా వచ్చి అల్లరి చేశారు. కాగా ఈ వీడియోను మీరు చూసేయండి.

# మరోసారి కెమెరాకు చిక్కిన విజయ దేవరకొండ, రష్మిక



టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ-రష్మిక మందన్న ప్రేమలో ఉన్నారంటూ గత కొంతకాలంగా వార్తలొస్తున్న విషయం తెలిసిందే. 'గీత గోవిందం' 'డియర్ కామ్రేడ్' చిత్రాల్లో కలిసి నటించిన ఈ జంట పర్సనల్ లైఫ్‌లో చాలా సన్నిహితంగా ఉంటారు. ఇరు కుటుంబాల మధ్య కూడా చక్కటి స్నేహసంబంధాలున్నాయి. ఈ నేపథ్యంలో వీరిద్దరి లవ్ ఎఫైర్‌పై అనేక కథనాలొచ్చాయి. అయితే తాము కేవలం స్నేహితులం మాత్రమేనని, తమ మధ్య ఎలాంటి ప్రేమబంధం లేదని ఈ తారలిద్దరూ అనేక సందర్భాల్లో వివరణ ఇచ్చారు. అయితే తాజాగా వీరిద్దరూ కలిసి వెళుతున్న వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా ఈ జంట ముంబయి విమానాశ్రయంలో తళుక్కున మెరిసింది. సోమవారం రాత్రి ఇద్దరూ కలిసి ఎయిర్‌పోర్ట్‌లో కనిపించగా.. కెమెరాలు క్లిక్ మనిపించాయి. మొదట రష్మిక ఎయిర్‌పోర్ట్‌కి వచ్చి మీడియాకి ఫోజులిచ్చింది. అనంతరం కాసేపటికే మరో కారులో నుంచి విజయ్ దేవరకొండ దిగాడు. వీరిద్దరూ క్రిస్మస్, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం విదేశాలకు వెళుతున్నట్లు సమాచారం. సినిమాల విషయానికి వస్తే.. విజయ్ ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరితో ఒక సినిమా చేస్తున్నాడు. పుష్ప 2 ది రూల్ హిట్ అందుకున్న రష్మిక ప్రస్తుతం విక్కీ కౌశల్‌తో చావా అనే సినిమాలో నటిస్తుంది.

# అల్లు అర్జున్ తర్వాత చరణ్‌కి జాతీయ అవార్డ్?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప' చిత్రంలో తన అసమాన నటనకు జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డును అందుకున్న సంగతి తెలిసిందే. తెలుగు సినిమా చరిత్రలో మొట్టమొదటిసారి 'జాతీయ ఉత్తమ నటుడు' అవార్డు అందుకున్న హీరోగా చరిత్ర సృష్టించాడు. పుష్ప 2లోను అతడి నటనకు ప్రశంసల వర్షం కురుస్తోంది. బన్ని తర్వాత ఛాన్స్ ఎవరికి ఉంటుంది? అంటే పుష్ప డైరెక్టర్ సుకుమార్ ప్రకారం... ఈసారి రామ్ చరణ్‌ని ప్రాంతీయ కేటగిరీలో జాతీయ ఉత్తమ నటుడు అవార్డ్ వరిస్తుందని అంచనా. ఆసక్తికరంగా డల్లాస్(అమెరికా)లో జరిగిన 'గేమ్ ఛేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుకుమార్ ..చరణ్- శంకర్ సినిమాని ప్రశంసిస్తూ ఒక మాట అన్నారు. మెగాస్టార్ చిరంజీవితో కలిసి 'గేమ్ ఛేంజర్' చూశానని .. ఇది ఉత్సాహం పెంచిందని మొదటి సగం, ఇంటర్వెల్ రెండూ మనసును కదిలించాయని తెలిపారు. సెకండాఫ్‌లోని ఫ్లాష్‌బ్యాక్ సీక్వెన్స్ తనను ప్రత్యేకంగా ఆకట్టుకుందని అన్నారు. ఆ సీక్వెన్స్ అద్భుతం అని ప్రశంసించాడు. శంకర్ తీసిన జెంటిల్‌మేన్, భారతీయుడు సినిమాల్లో లానే 'గేమ్ ఛేంజర్'ని నేను బాగా ఎంజాయ్ చేశానని సుకుమార్ అన్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ నటనకు జాతీయ అవార్డు దక్కుతుందని 'రంగస్థలం'లో చిట్టిబాబు పాత్రకు అతడు జాతీయ అవార్డుకు అర్హుడని చాలా మంది నమ్ముతారని కూడా పేర్కొన్నాడు. చరణ్‌కు గేమ్ ఛేంజర్ లో నటనకు అవార్డు వస్తుందనే నమ్మకం ఉందని అన్నారు. ఈ చిత్రంలో భావోద్వేగాన్ని రేకెత్తించే పాత్రలో అద్భుతంగా నటించాడని కితాబిచ్చారు.అవినీతి రాజకీయ వ్యవస్థలో కుళ్లుకు కడిగేయాలనే ఐఏఎస్ అధికారిగా రామ్ చరణ్ ఈ చిత్రంలో నటించారు. ఇందులో ద్విపాత్రాభినయంతో ఆకట్టుకోబోతున్నాడు. కియారా అద్వానీ కథానాయికగా నటించగా, ఎస్.జే సూర్య విలన్ పాత్రలో నటించాడు. ఈ చిత్రంలో అంజలి, శ్రీకాంత్, సముద్రఖని మరియు నవీన్ చంద్ర కీలక పాత్రల్లో నటించారు. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళంతో సహా పలు భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. దిల్ రాజు ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్ తో నిర్మించిన సంగతి తెలిసిందే.

# 27న ఓటీటీలోకి ఆర్ఆర్ఆర్ డాక్యుమెంటరీ

దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ చిత్రం ఆర్ఆర్ఆర్. అగ్ర కథానాయకులు ఎన్టీఆర్, రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటించగా బాలీవుడ్ బ్యూటీ అలియా భట్, హాలీవుడ్ బ్యూటీ ఒలివియా కథానాయికలుగా నటించారు. డీవీవీ ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై వచ్చిన ఈ చిత్రం ఈ సినిమా 2021లో విడుదలై బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా ఆస్కార్ అవార్డును గెలుచుకుంది. అయితే ఈ సినిమా మేకింగ్ వీడియోను డాక్యుమెంటరీ రూపంలో తీసుకువచ్చిన విషయం తెలిసిందే. 'ఆర్ఆర్ఆర్- బిహైండ్ అండ్ బియాండ్' అంటూ వచ్చిన ఈ డాక్యు ఇటీవలే ఎంపిక చేసిన మల్టీప్లెక్స్ స్క్రీన్‌లలో విడుదలై మంచి కలెక్షన్లు రాబట్టింది. అయితే ఈ చిత్రం తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ నెల 27 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ నెట్‌ఫ్లిక్స్ కొత్త పోస్టర్ విడుదల చేసింది. ఈ డాక్యుమెంటరీ రన్ టైం 1 గంట 38 నిమిషాలు ఉంది.




# చిత్రపరిశ్రమకు చంద్రబాబు చర్యలు తీసుకోవాలి

## ఏపీ తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి



తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఏపీలోనూ అమలు చేయాలని ఏపీ తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం ప్రకటనను విడుదల చేశారు. పుష్ప -2 సినిమా విడుదల సందర్భంగా సంధ్యా థియేటర్‌లో జరిగిన ఘటనపై తెలంగాణ ప్రభుత్వం బెనిఫిట్ షోల రద్దు, టికెట్ల ధరల పెంపు ఉండబోదని నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని తెలంగాణ ఫిల్మ్ ఎగ్జిబిటర్స్ స్వాగతించినట్లుగానే ఏపీ కూడా స్వాగతిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ నిర్ణయం సగటు ప్రేక్షకులు, పరిశ్రమను నమ్ముకున్న ఎందరో సంతోషాన్ని వ్యక్తపరిచారని తెలిపారు. టికెట్ల ధరలను పెంచడం వల్ల థియేటర్లకు వచ్చే ప్రేక్షకులు రావడం తగ్గారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఇలాంటి నిర్ణయం తీసుకని చలనచిత్ర పరిశ్రమ ఉనికిని కాపాడాలని కోఆరు. సినిమా అనే వినోదాన్ని సగటు ధరలను చెల్లించి చూసే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి సినిమాకు ధరలు పెంచే విధానానికి స్వస్తి పలకాలని ఆయన కోరారు. ఏపీలో చిత్ర పరిశ్రమ అభివృద్ధ చెందేలా మార్గదర్శకాలు నిర్దేశించటానికి నిపుణుల కమిటీని నియమించి నిర్ణయాలని తీసుకోవాలని ప్రకటనలో కోరారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613